RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 05 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 206


2లో

# యువకుడు దారుణ హత్య

# ఎరువుల కొరత సృష్టిస్తే లైసెన్స్ రద్దు

– సబ్ కలెక్టర్ త్రివినాగ్




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 4): ఎరువుల వ్యాపారులు ఎరువుల కృత్రిమ కరువు సృష్టిస్తే షాపు లైసెన్స్ రద్దు చేస్తామని సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ హెచ్చరించారు.మార్కాపురం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ అధ్యక్షతన ఎరువులు, పురుగు మందుల డీలర్లకు, రైతు సేవా కేంద్ర సిబ్బందికి గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో సమావేశం నిర్వహించడం జరిగినది. మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మాట్లాడుతూ ఎరువుల బస్తాలు మార్పు చేయటం గాని అనుమతి లేని ఎరువులు తెచ్చుకున్న, 2లో


# జీఎస్టీ స్లాబ్స్‌లో చారిత్రాత్మక మార్పులు

– దేశానికి దీపావళి కానుక
– బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 4): ప్రధాని నరేంద్రమోదీ దూరదృష్టి నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో జీఎస్టీ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు.జీఎస్టీ స్లాబ్స్ పాలసీపై విలేకరులతో ఆయన మాట్లాడుతూ నూతన జీఎస్టీ స్లాబ్స్ పాలసీతో ముందుగానే యావత్ దేశ ప్రజలకు దీపావళి కానుక లభించిందని తెలిపారు. రైతుల నుండి వ్యాపారవేత్తల వరకు, కోట్లాది కుటుంబాలకు, ముఖ్యంగా కుటీర పరిశ్రమలకు పురోభివృద్ధికి చేయూతనిస్తుందని అన్నారు.ముఖ్యంగా దేశానికి వెన్నెముక అయిన రైతులకు పెద్ద ఊరట లభించిందని అన్నారు.ట్రాక్టర్ టైర్లు, ట్రాక్టర్లు, బయో–పెస్టిసైడ్స్, డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్స్, వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీని 18, 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించారని తెలిపారు. అలాగే నిత్యావసర వస్తువులపై కూడా పెద్ద మొత్తంలో జీఎస్టీ తగ్గింపు వచ్చిందన్నారు.హెయిర్ ఆయిల్, షాంపూ,టూత్‌పేస్ట్, టూత్ బ్రష్‌లు, షేవింగ్ క్రీమ్ వంటి వస్తువులపై పన్ను 18 శాతం నుండి 5 శాతానికి తగ్గిందని అన్నారు.వెన్న, నెయ్యి,చీజ్, ప్రీ–ప్యాక్డ్ నమ్కీన్స్, వంట సామగ్రి, బేబీ ఫీడింగ్ బాటిల్స్, కుట్టు యంత్రాలపై కూడా 2లో

# విద్య ....!




తప్పొప్పులను విడమర్చగలగాలి. గమ్యాన్ని నిర్దేశించాలి. లక్ష్య సాధనలో మార్గసూచిగా ఉండాలి. ఆత్మస్థైర్యాన్ని, విశ్వాసాన్ని పెంపొందించాలి. వ్యక్తిలోని చైతన్య రూపాలను మేలుకొలపాలి. వ్యక్తిత్వాన్ని ప్రసాదించాలి. సద్గుణ సంపన్నుడిగా తీర్చిదిద్దాలి. త్యాగశీలి, సేవాతత్పరతను ప్రోదిచేయాలి. సత్సంబంధత, న్యాయబద్ధంగా, ప్రేమ, శాంతికాముకత, స్నేహశీలతలాంటి భావాలను ఇనుమడింపజేయాలి. జీవనోపాధిని కల్పించాలి. అంతిమంగా–విద్యార్థి లోకాన్ని సరైన దిశలో నడిపించాలి. అదే అసలు సిసలైన విలువలతో కూడిన నికార్సయిన వివేకవంతమైన నైతిక విలువలతో కూడిన విద్య. అటు విద్యార్థికి, ఇటు సమాజానికి అంతిమంగా దేశానికి
అలాంటి విద్యే–సర్వావస్థలందు సరియైన దిక్సూచి.

**అభ్యాసకుడి వర్తనలో, ప్రవర్తనలో కోరతగిన మార్పులను తీసుకువచ్చే ప్రక్రియు –విద్య.**

**విద్యావిధానం అసలు ఆశయం–శీల నిర్మాణమే.**

వస్తూత్పత్తి సాధనలో ఉపకరించే నైపుణ్యాన్ని మానవుడికి ప్రసాదించాలి.సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతిక మార్పులు తీసుకువచ్చే సాధనమే "విద్య" అని డాక్టర్ సర్వేపల్లి వారు ప్రవచించారు.

ఇంకనూ... సహజసిద్ధంగా ఉన్న పరిపక్వతలను ప్రదర్శించేందుకు అవసరమైన యోగ్యతను కల్పించడమే విద్య. ఆ ప్రక్రియలో అవరోధాలను తొలగించుట మాత్రమే ఉపాధ్యాయుని ఏకైక కర్తవ్యం.

**విద్య అంటే ఒక సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడమే విద్య.**

**సంకల్పం యొక్క భాషను, ఒరవడిని క్రమబద్ధం చేసి ఫలదీకరణ మొనర్చుటకు ఇచ్చే శిక్షణ –విద్య.**

అంతేకానీ... కేవలం పుస్తక పఠనం, వైవిధ్యమైన విజ్ఞానాన్ని సేకరించడం, మార్కులు, ర్యాంకులు, అవార్డులు, రివార్డులొక్కటే కాదు. పరుల కొరకు పాటు పడని విద్య పక్కన ఉన్న ఎండుతున్న పంట చేనుకు తడి నీరు అందించని వాగు పరుగుతో సమానమౌను కదా!.

ప్రజాసంక్షేమం కొరకు ప్రతిఫలాపేక్ష లేని, ఆశించని త్యాగం అవసరమనే భావనను అంతిమంగా కల్పించాలి.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి శుభాకాంక్షలతో..,
(అగ్ని టీం, ప్రకాశం జిల్లా)

# యువకుడు దారుణ హత్య

మొదటి పేజి తరువాయి ....

అగ్ని న్యూస్, కంభం (సెప్టెంబర్ 4): బేస్తవారిపేటలోయువకుడు దారుణ హత్యకు గురయ్యాడు.గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసి తర్వాత పెట్రోల్ పోసి నిప్పంటించారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు కంభం మండలం దర్గా గ్రామానికి చెందిన గాలి చిన్న బ్రహ్మయ్య(24)గా పోలీసులు గుర్తించారు. జరిగిన సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని సీఐ మల్లికార్జున అన్నారు.ఎవరో కావాలని ఉద్దేశపూర్వకంగా యువకుడిని హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ఎరువుల కొరత సృష్టిస్తే లైసెన్స్ రద్దు

మొదటి పేజి తరువాయి ....

ఎరువుల కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకుని లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్ ఖరీఫ్ నందు వివిధ రకాల పంటలు సాగు చేయడం జరిగిందని ఎక్కడ కూడా ఎరువులు ఎక్కువ ధరలకు అమ్మడం గాని వేరే జిల్లాలకు పంపడం గాని చేయకూడదని రైతులకు సాగు విస్తీర్ణం మేరకే వారికి ఎరువులు అందజేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ తెలిపారు. తహసిల్దారు కె చిరంజీవి మాట్లాడుతూ ఓ ఫామ్ ఉన్న హోల్సేల్ డీలర్స్ దగ్గర మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలనీ, ఎటువంటి అనుమతులు లేని ఎరువులు పట్టుబడిన యెడల తప్పకుండా కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సైదు బాబు, వ్యవసాయాధికారి కే బుజ్జిబాయి, మార్కాపురం, తర్లుపాడు, ఎరువుల డీలర్లు, రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు. ఎరువులు ఎక్కడ కొరత లేదు కావున రైతులు కావలసిన ఎరువులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఇప్పటికీ ఆర్ ఎస్ కే లలో అందుబాటులో ఉన్నాయి కావున ఎరువుల గురించి ఎవరూ కూడా ఇబ్బంది పడవలసిన అవసరం లేదు అని తెలియజేశారు.

# జీఎస్టీ స్లాబ్స్‌లో చారిత్రాత్మక మార్పులు

మొదటి పేజి తరువాయి ....

12 శాతం నుండి 5 శాతానికి తగ్గించారని అన్నారు.ఆరోగ్య రంగానికి, హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ పూర్తిగా తొలగించారని గుర్తుచేశారు.ఈ రంగంలో ముఖ్యంగా థర్మామీటర్, మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, డయాగ్నస్టిక్ కిట్స్, గ్లూకోమీటర్, కరెక్టివ్ స్పెక్టకిల్స్‌పై 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించినట్టు వెల్లడించారు. విద్యా రంగానికి కూడా ఎంతో మేలు జరిగేలా నిర్ణయం తీసుకున్నారని అన్నారు.అలాగే వాహనాలు మరింత అందుబాటులోకి రానున్నాయని, పెట్రోల్, డీజిల్ హైబ్రిడ్ కార్లు, మూడు చక్రాల వాహనాలు, 350 సీసీ లోపు మోటార్ సైకిళ్లు, సరుకు రవాణా వాహనాలపై పన్ను 28 శాతం నుండి 18 శాతానికి తగ్గించారన్నారు. మొత్తం మీద ఈ నూతన జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు ఊరటను కలిగించడమే కాకుండా, చిన్న వ్యాపారులు, ఎమ్ఎస్ఎమ్ఈ లకు కూడా మేలు చేస్తాయని ఆయన అన్నారు. అభిప్రాయపడ్డారు. వస్తువులు చవకగా అందుబాటులోకి రావడం వల్ల సాధారణ ప్రజలకు సౌలభ్యం పెరుగుతుందని, అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

పంతులు

మెస్

ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# కాటంరాజు గంగాభవాని దేవస్థానం హద్దుల సర్వే కార్యక్రమం ప్రారంభం



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్4):గురువారం ఉదయం పది గంటల నుంచి మొదలైనటువంటి కాటంరాజు గంగాభవాని దేవస్థానం హద్దుల సర్వే కార్యక్రమాన్ని కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్, ఫారెస్ట్ రెవిన్యూ అధికారుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్వేలో మార్కాపురం అటవీ శాఖ రేంజ్ అధికారి పిచ్చిరెడ్డి, డిప్యూటీ రేంజ్ అధికారి నాగరాజుగౌడ్, మహిళా ఫారెస్ట్ శాఖ ఉద్యోగిని, అనేకమంది ఫారెస్ట్ గార్డ్స్ బీట్ ఆఫీసర్స్ పాల్గొనడంతో పాటు రెవెన్యూ శాఖకు చెందినటువంటి డివిజనల్ సర్వేయర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెద్దారవీడు ఆర్ఐ పలువురు వీఆర్వోలు గుండంచర్ల గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ తలారులు పాల్గొన్నారు.ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ ఆధ్వర్యంలో ఆలయ మిటీ సభ్యులందరూ కూడా హాజరై వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.రెవిన్యూ అటవీ శాఖల జాయింట్ సర్వే కారణంగా అతి పురాతనమైనటువంటి హద్దురాలను గుర్తించి కొలతలు వేయడం జరిగింది. తిరిగి వచ్చే బుధవారం రోజు డ్రోన్ కెమెరా ద్వారా సర్వే నిర్వహించాలన్న ఉద్దేశాన్ని అధికారులు వెలిబుచ్చడంతో ఏపుగా పెరిగిన అటవీ ప్రాంతంలో హద్దులు గుర్తించడం కష్టంగా ఉందన్న కారణంతో గురువారం జరిగినటువంటి సర్వేను వచ్చే బుధవారానికి వాయిదా వేయడం అయినది.సుమారు 50 మంది అధికార అనధికార సభ్యుల యొక్క సహకారంతో నేటి సర్వే విజయవంతంగా జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ తెలియజేశారు.ఇప్పటికీ అందిన సమాచారం మేరకు సుమారు 160 ఎకరాల మేర కాటంరాజు దేవస్థానానికి సంబంధించిన టువంటి భూమి ఉంటుందని ఆలయ కమిటీ బాధ్యులు అంచనా వేయడం జరిగింది.కానీ అధికారికంగా పూర్తి సర్వే నిర్వహించిన తర్వాత జాయింట్ సర్వే రిపోర్ట్ ను బేస్ చేసుకుని ఆలయ కమిటీ యొక్క భూమి యొక్క హద్దులను నిర్ణయిస్తారని ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేకన బోయిన గురు ప్రసాద్ యాదవ్,బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ అల్లం శ్రీనివాస్ యాదవ్, బండి రాజగోపాల్ యాదవ్, ఆలయ కమిటీ పూజారులు ఋషికేశవులు, సుంకేసుల పోత్రాజు యాదవ్, పెద్దిరాజు యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్,బోరి గొర్ల గాలయ్య యాదవ్ లతో పాటు ఆలయ పూజారులు పాల్గొన్నారు.ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ సర్వే మొత్తం పూర్తయిన తర్వాత హద్దురాలను వేశాక వేణుతల కాటమరాజు గంగాభవాని దేవతల ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని కోట్లాది రూపాయలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సహకారంతో నభూతో నా భవిష్యతి అన్నట్టుగా యాదవ యాదవేతర భక్తుల ఆర్థిక హార్దిక సహకారంతో గొప్ప ఆలయాన్ని నిర్మించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్నటువంటి భక్తులందరి సహకారం తీసుకొని ప్రతి గురువారం ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులు సౌకర్యార్థం వివిధ ఏర్పాట్లను చేస్తామని తెలియజేశారు.ఇప్పటికే ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ గూడూరు ఎరిక్షన్ బాబు సహకారంతో 10 లక్షల రూపాయల ఎస్టిమేషన్ తో 30 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి లైటింగ్ను వెలిగిస్తున్నామని, త్వరలో 18 లక్షల రూపాయల అంచనా తో ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోర్ద్ ను కూడా ఇన్చార్జి ప్రభుత్వ నిధుల నుండి వేపిస్తానని హామీ ఇచ్చిన సందర్భాన్ని సమావేశంలో గుర్తు చేసుకున్నారు.కొంతమంది యాదవ సామాజిక వర్గ భక్తులచే ఏర్పాటు చేయబడినటువంటి భోజనశాలకు సుమారు 20 లక్షల రూపాయలు ఖర్చయిందని ఇంకా అనేకమంది దాతలు యొక్క సహకారాన్ని ఆలయ కమిటీ ఆశిస్తున్నదని కూడా ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ మనవి చేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా జైలు శిక్ష




అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్4): మండల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి న్యాయమూర్తి జైలు శిక్ష, జరిమానా విధించారు. మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపిన ఇద్దరిలో ఒకరికి 07 రోజులు, మరొకరికి 10 రోజులు జైలు శిక్ష విధించి ఇద్దరికి చెరో 10 వెలు జరిమాన విధించారు.మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సిఐ సురేష్ హెచ్చరించారు.

## సి యం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్4):పట్టణంలో గతంలో అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి గురువారం సీఎం సహాయనిది చెక్కులు స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి అందించారు. చెక్కులు అందుకున్న వారిలో మార్కాపురం టౌన్ కు చెందిన అచ్యుత సుబ్బరత్నం కు 42,000 రూపాయలు,కొత్తపేట వెంకటేశ్వర్లు కు 30,000 రూపాయలు,దూదేకుల సలీం కు 55,000 రూపాయలు,దుగ్గిపోవు దావీద్ కు 25,166 రూపాయలు,చలువాది వెంకటేశ్వర్లు కు 20,524 రూపాయలు,పుప్పాల రత్న భూషిత ప్రిస్కిల్లా కు 20,524 రూపాయలు,వంకేశ్వరం కాశమ్మ కు 41,112 రూపాయలు, సయ్యద్ సుభాని కి 1,15,536 రూపాయలు,చప్పల్లి ఆంజనేయులు కు 37,000 రూపాయలు,మొత్తం 3,86,862 రూపాయల చెక్కులు అందజేశారు.

## ప్రజాశక్తి విలేఖరి వలి మృతి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్ 4): ప్రజాశక్తి విలేఖరి షేక్ వలి సాహెబ్ గురువారం గుండెపోటుతో మృతి చెందారు. నిత్యం ఆరోగ్యంగా ఉంటూ పలువురి సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రతి ఒక్కరి సమస్యలకు తాను ఉన్నానంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ ఉన్న వలి సాహెబ్ మృతి చెందడంతో పట్టణంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి.విషయం తెలుసుకున్న మండలానికి చెందిన పలువురు ఆయన నివాస గృహానికి హాజరయ్యారు. పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి వెన్నుదన్నుగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ హైదరాబాదు నుండి వారి కుటుంబాన్ని పరామర్శించారు.వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.




## వీధి కుక్క దాడిలో చిన్నారికి గాయాలు

అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్4):పట్టణంలోని పాత ఆశాజ్యోతి పాఠశాల రహదారిలో వీధికుక్క దాడి చేయడంతో ఆరు సంవత్సరాల చిన్నారి గాయపడింది. వెంటనే స్థానికులు చేరుకొని వీధి కుక్కను తరముడంతో పాటు బాలికను రక్షించారు.బాలిక తల్లిదండ్రులు వెంటనే గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు.ఇప్పటి వరకూ ఇదే కుక్క ఇద్దరినీ ఆ ప్రాంతంలో గాయపరిచినది. ఆ ప్రాంతంలో అనూష పబ్లిక్ స్కూల్ శ్రీ వరసిద్ధి వినాయక ఎయిడెడ్ పాఠశాల ఉండడంవల్ల స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు ఎప్పుడు ఏం జరుగుతుందోనని తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## రామాలయంలో వానరం మృతి

### - దహన సంస్కారాలు చేసిన గ్రామ ప్రజలు

అగ్నిన్యూస్,పొదిలి(సెప్టెంబర్4): మాదిరెడ్డి పాలెం గ్రామంలో రాములవారి గుడిలో మరణించిన వానరానికి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలందరూ కలిసి కట్టుగా దహన సంస్కారాలు చేసి సంతాపం తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మార్కెట్ యార్డులో ఉల్లి విక్రయం ప్రారంభించిన చైర్మన్ మాలపాటి



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్4): ఎయంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో గురువారం నుండి ఉల్లిపాయలు కిలో 15 రూపాయల చొప్పున అమ్మకం ప్రారంభించడం జరిగిందిస్థానిక ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి కోరారు.

## డ్రోన్ టెక్నాలజీని నానో యూరియాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



### వ్యవసాయాధికారిని కే బుజ్జి బాయి

అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్4):రైతులు శారీరక శ్రమ తగ్గించుకొని డ్రోన్ టెక్నాలజీని నానో యూరియాను వినియోగించుకోవాలని వ్యవసాయాధికారిణి కే బుజ్జి బాయి కోరారు. పెద్దనాగులవరం గ్రామంలో ఆత్మ వారి సౌజన్యంతో గురువారం డ్రోన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కే. బుజ్జి బాయ్ మాట్లాడుతూ రైతులు ఈ డ్రోన్ తో సులభంగా పురుగుమందుల పిచికారి చేసుకోవచ్చని సూచించారు. మన మార్కాపురం మండలంలో పత్తి, కంది, మిరప పంటల సాగు విస్తీర్ణం అధికంగా ఉన్నందున రైతులందరూ డ్రోన్ ను ఉపయోగించడం ద్వారా సమయము,కూలీ ఖర్చు తగ్గుతుందని తెలియజేశారు.నానో యూరియా( ద్రవరూప యూరియా )500 మీ.లీ, 225 రూపాయలకు మార్కెట్లో అందుబాటులో ఉందనీ, నానో డిఏపి( ద్రవరూప డిఏపి) లీటరు 595 రూపాయలకు లభిస్తుందనీ,కావున పొలం దగ్గరకు తీసుకు వెళ్లడం కూడా సులభతరం అని సాధారణ ఎరువులలా బస్తాలు మోయనవసరం లేదుకావున నానో యూరియా, డీఏపీలను డ్రోన్స్ ద్వారా పిచికారి చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు.డ్రోన్ ద్వారా ఒక ఎకరమునకు మందు పిచికారీ చేయుటకు 350 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది అని తెలియజేశారు.వివిధ రకాల పురుగు మందులు, తెగులు మందులను పిచికారీ చేసుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపిడిఓ



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్4):మండలంలోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీ నందు ఐ వి ఆర్ ఎస్ గ్రామ పంచాయతీలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారిబి. శ్రీనివాసులు తనిఖీ చేయడం జరిగినది. అలాగే అక్కడ పని చేస్తున్నటువంటి పారిశుద్ధ్య సిబ్బందికి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి అవి నాడెప్ పిట్ ల నందు 60 రోజులు ఉంచి ఆ తర్వాత అందులో నుండి వర్మీ తొట్లకు తరలించి వర్మీ కంపోస్ట్ తయారు చేయవలసిందిగా సూచించారు.సిబ్బందికి విధులలో నిర్లక్ష్యం పనికిరాదని దిశానిర్దేశం చేశారు. అలాగే ప్రతి పారిశుద్ధ సిబ్బంది నెలకి మూడు టన్నులు తడి చెత్త సేకరించవలసిందిగా ఆదేశించారు. అలాగే పారిశుధ్య సిబ్బందికి జీతాలు చెల్లించవలసిందిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

# ఎరువుల గోడౌన్ లలో ఆకస్మిక తనిఖీలు



అగ్ని న్యూస్,పెద్దారవీడు(సెప్టెంబర్ 4): మండలం లోని షాపులను ఎన్ఫోర్స్మెంట్ టీం మండల తహసీల్దార్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కుంటలోని 2ఎరువుల షాపులను, గోడౌన్ లో ఉన్న ఎరువుల స్టాకును, ఈ పాస్ మిషన్ లో ఉన్న స్టాక్ ను నిల్వను స్టాక్ రిజిస్టర్ నిల్వలను పరిశీలించారు. యూరియాను అధిక ధరలు అమ్మ వద్దని,పంట సాగుచేసిన రైతులకు మాత్రమే అవసరం మేరకు సరఫరా చేయాలని, కొనుగోలు చేసిన ప్రతి రైతుకి బిల్లులను ఇవ్వాలని వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ ఆదేశించారు.కంపెనీల అనుమతి పత్రాలను ఉంచుకొని స్టాక్ కొనాలని సూచించారు. కుంట క్రాస్ రోడ్ లోని పలు వాహనాలను తనిఖీ చేశారు. ఇతర జిల్లాలకు మన ఎరువులను విక్రయించరాదని హెచ్చరించారు.అధికారుల ఆదేశాలను పాటించని షాపుల మీద ఎరువుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. మన గ్రోమోర్ షాప్ నుండి మంగళ వారం యూరియా కొనుగోలు చేసిన మల్లవరం గ్రామ రైతు దుగ్గంపూడి మల్లారెడ్డి అనే రైతు బిల్లుని తీస్కొని ఫోన్ ద్వారా తీసుకున్నారా లేదా అని క్రాస్ చేసి రైతు నుండి వివరాలు కనుక్కొన్నారు. రైతులు కూడా అవసరం మేరకు మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు.ఈ టీమ్ వెంట డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ గారు, ఏఎస్ఐ మంత్రు నాయక్, కానిస్టేబుళ్లు,వ్యవసాయ శాఖ సిబ్బంది సునీల్ నాయక్ పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# వాటర్ బాడీస్ రక్షణ కు శాఖల సంయుక్త కృత నిశ్చయం



అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 4):

కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్ , ఇరిగేషన్, మునిసిపల్ శాఖల సమన్వయ సమావేశం జరిగింది. కనిగిరి పరిధిలోని వాటర్ బాడీస్, ట్యాంకులు ఆక్రమణలకు గురికాకుండా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి , డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఇరిగేషన్ డిఈఈ భాస్కర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, తహసీల్దార్ రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా పెద్ద చెరువు అలుగు వాగు ప్రాంతాలలో జరిగిన ఆక్రమణలను గుర్తించి, వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించి ఆక్రమణదారుల పై కేసులు నమోదు చేయాలని తీర్మానించారు. అలాగే వాగు ఫ్లో ను క్షేత్రస్థాయిలో గుర్తించి, ఆ మార్గంలో ఉన్న అన్ని ఆక్రమణలను తొలగించాలని అధికారులు నిర్ణయించారు.

### ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ

“కనిగిరి లోని చెరువులు, వాగులు రక్షించడంలో ప్రతి శాఖ సమన్వయం అత్యవసరం. వాగుల ప్రవాహ మార్గాలు ఎక్కడా ఆపకూడదని, ఆక్రమణలను కఠినంగా తొలగించి, భవిష్యత్ తరాలకు శాశ్వత నీటి వనరులను కాపాడాలి” అన్నారు. ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, రెవెన్యూ శాఖ రికార్డులు, మ్యాపులు ఆధారంగా అసలు సరిహద్దులు గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు. డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ఆక్రమణదారుల పై చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని, ఎవరు అడ్డంకులు సృష్టించినా పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుంది” అని స్పష్టం చేశారు.

### మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి,

“వాగు చుట్టుపక్కల అడ్డంకులను, ఆక్రమణలను తొలగించి,వాటి పునరుద్ధరణకు కృషి చేస్తాం.” అని పేర్కొన్నారు.

### తహసీల్దార్ రవికుమార్,

“మండల సర్వేయర్ తో కలిసి చెరువులు, వాగుల ప్రవాహ మార్గాలను సర్వే చేసి, స్పష్టమైన మ్యాపింగ్ చేస్తాం. ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలు, అడ్డంకులను తొలగించి నీరు నిరాటంకంగా వెళ్ళేలా చర్యలు తీసుకుంటాం” అని హామీ ఇచ్చారు.



## అంగన్వాడీ కార్యకర్త ను సత్కరించిన తల్లులు



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 4): పట్టణం లోని మార్కెట్ ఏరియా లో ఉన్నకోడ్ నం.42 అంగన్వాడీ కేంద్రం లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్త వెంకట రత్నం ను తల్లులు ఘనంగా సత్కరించారు. స్వర్ణలత అనే తల్లి మాట్లాడుతూ వెంకట రత్నం, సేవా కార్యక్రమాల నిర్వహణ, చిన్నారుల పట్ల జాగ్రత్తలు తీసుకోవడం లో ముందు ఉంటారని చెప్పారుఎస్తేరు రాణి, దుర్గా భవాని,హర్షిణి అనే వారు ఒక్కొక్కరు వెయ్యి రూపాయలు కేంద్రానికిఅందచేశారు పలువురు తల్లులు కేంద్రానికి కావాల్సిన వస్తువులు అందచేశారు.

## యూరియా విక్రేతలతో డిఎస్పీ సమావేశం



అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 4): కనిగిరి ప్రాంతంలోని యూరియా అమ్మకం నిర్వహించే దుకాణాల యజమానుల తో డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ గురువారం సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో వ్యాపారస్తులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ వ్యాపారులు యూరియా కొరత సృష్టిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అధిక ధరలకు అమ్మడం ఇతర ప్రాంతాలకు రహస్యంగా సరఫరా చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దంటూ హితవు పలికారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.




# సమాజ గతిని మార్చే వారే ఉపాధ్యాయులు

## - టీచర్స్ డే సందర్భంగా....



### వి.ఆంజనేయులు, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయుడు

జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన మరో ఉపాధ్యాయుడు ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని విభాగాల్లో ఆసక్తి కలిగించే విధంగా నేర్పించాలని, అలాంటి ఉపాధ్యాయుల అవసరం చాలా ఉందని అభిప్రాయపడ్డారు.



### టిఎన్.జగన్

అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 4): ఉపాధ్యాయుడు సమాజంలో మార్పు కోసం నిరంతరం పని చేయాలని ఉపాధ్యాయ వృత్తిని వృత్తిగానే భావించాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత టీఎన్ జగన్ అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిని ప్రవృత్తిగా మార్చుకుంటే సమాజంలో ఏమాత్రం గుర్తింపు దక్కదు అంటూ స్పష్టం చేశారు.




టీచరు గుడ్ టీచర్ బెస్ట్ టీచర్ ఎలా ఉండాలనేది మార్కాపురం ఎంఈఓ 2, సవివరంగా పేర్కొన్నారు.కేవలం పాఠ్యపుస్తకాలు చెప్పడమే కాకుండా సమాజంలోని సమకాలిన పరిస్థితులను విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.మంచి ఉపాధ్యాయుడు విద్యార్థుల గుండెల్లో ఉంటాడని తెలిపారు.

### జి.దశరథ రామిరెడ్డి



ఉపాధ్యాయుడు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి పాటుపడాలని రిటైర్డ్ హెచ్.ఎం గాయం దశరథ రామిరెడ్డి పేర్కొన్నారు.ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన వారు మరింత బాధ్యతతో పని చేయాలన్నారు.పాఠశాలను దేవాలయంగా,విద్యార్థులను దేవుళ్ళుగా భావించినప్పుడే విద్యను సక్రమంగా నేర్పించగలమని పేర్కొన్నారు.




ఉపాధ్యాయులు నేటి సమాజానికి అను గుణంగా విద్యార్థులకు విద్యాబోధన చేయాలని రిటైర్డ్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం జి.పి.రామయ్య అభిప్రాయపడ్డారు.తన ఉపాధ్యాయ సర్వీసులో ఎందరో ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దడం తనకు ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుందని పేర్కొన్నారు.

### కె.వేణుగోపాల్, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయుడు



జెట్టి బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కాలం రాజు వేణుగోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతినిత్యం నూతన విద్యార్థి వలె అభ్యసనం సాగించాలన్నారు. విద్యార్థులకు కొత్త కొత్త విషయాలు నేర్పించడం లో తపన పడాలని తన ఆలోచనని పేర్కొన్నారు.



# తక్కువ పెట్టుబడి.
# ఎక్కువ భూమి..
# అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

## సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దాంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)